ఖాళీ కడుపుతో ఎవ్వడూ దేశ భక్తుడు కాలేడు.

—ఆల్బర్ట్ అయిన్‌స్టీన్,

ఏమీ తెలియని వాడికి సందేహ ముండదు.

—చైనా సూక్తి

మంచి ఆలోచనలు మరిచిపోయినా చనిపోవు.

—సైరస్

సూర్య చంద్రులు డైరీలు రాసుకునే అందమైన తెల్లకాగితం ఆకాశం.

– ఆల్ఫ్రెడ్ క్రయిమ్‌బర్గ్ ఓల్డుమాన్యుస్క్రిప్ట్

అదొక దృశ్యం.

"ఎప్పుడూ చాకిరీ, చాకిరీ చచ్చిపోతున్నాను. అసలు ఈ ఇంట్లో నేను జీతంలేని పనిమనిషిని. ఇహ ఈ బ్రతుకింతే. ఈ కష్టాలు నాకు తప్పవు. వాళ్ళు పొదరెక్కి కాకపోతే హాయిగా కాలేజీలో చేరి చదువుకుంటే పస్తులైనా సాస్తే ఈ పాటికి నేనూ రామరత్నం డాక్టర్‌లా నాలుగంతస్తుల మేడ కట్టేదాన్ని. ఎస్సెల్సీలో ఇద్దరం ఒకే బెంచీలో కూర్చునేవాళ్ళం.

"అమ్మాయ్ బాగా చదవాలి. కావాలంటే ట్యూషనైనా పెట్టుకోవే అని ఒక్క రోజన్నా మా అమ్మ చెప్పిందా? ఆవిడొక పిచ్చి మాలోకం. "చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవా" అని సామెత చెప్పినట్టు పిచ్చి పిత్తనాలు నాటి మల్లె మొక్కలు మొలవమంటే మొలుస్తాయా." పిల్లల్ని కడుగుతూ, బూతులు తిడుగుతూ, నీళ్ళు తోడుతూ, బట్టలు ఉతుకుతూ. విశాలాక్షి స్వగతాలు

"నా పిల్లలు నాలా బాధలు పడకూడదు. వాళ్ళు బాగా చదవాలి. డాక్టర్లు కావాలి. మేడకట్టాలి. మూడు గదుల ఇళ్ళకు ఇంట్లోనూ, గాలీ వెల్తురుకు వాచిపోయి బ్రతకకూడదు వాళ్ళకి బెడ్ రూములుండాలి. ఎటాచ్డ్ బాత్‌రూంలు వుండాలి. ఏ గదిలో అంటే ఆ గదిలో వంపులుండాలి: అలాంటి ఇళ్ళల్లో నా ఆఖరిదశలైనా గడవాలి నా పిల్లలే నన్ను సుఖపెడతారు. అప్పుడు నువ్వు హాయిగా ఆ పోర్టికోలో విశ్రాంతి తీసుకోమంటారు."

ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల వేళ రేడియో నాటకం వింటూ, కమలకి తల దువ్వుతూ (తను పుస్తకం చదువుకుంటూ అక్కడ కూర్చున్నప్పుడు) విశాలాక్షి రోజూ కనే కలల్ని గురించి తెలుసుకున్నప్పుడు ఆమె కళ్ళల్లో అంత నిరాశ దాగివుందని: ఆమెకి తన జీవితం పట్ల అంత ఏవగింపు వుందని అర్థం అయ్యింది సత్యనారాయణకి.

"అవునే కమలా. మనలా ఎవరూ వుండరు తెలుసా. పక్కనా ఆదివారాలు యిల్లు తాళంవేసి షికార్లకి వెడతారు. హోటల్లో భోజనం చేస్తారు. సినిమా చూసి యింటికొస్తారు. మా పిన్ని కూతురు నీరజవాళ్ళు అంతే. వాళ్ళాయన డాక్టర్. వాళ్ళకేం సుబ్బారావు డాక్టర్ కావాలి తెలుసా! రామరత్నం తన్ని పెద్ద మేడ కట్టాలి."

విశాలాక్షిని ఓ ఆదివారం హోటల్‌కి తీసుకువెళ్దాం అనుకున్నాడు. ఓ పాతిక రూపాయలు జేబులో పెట్టుకున్నాడు. విశాలా తనూ. మురళీ, కమల. చంటిబాబూ మొత్తం అయిదుగురు. ఆటోలో వెళ్ళవచ్చు. విశాల ఉత్సాహం చూసి ఆమె అల్పసంతోషిత్వానికి జాలిపడ్డాడు. పదేళ్ళ పిల్లలా ఇల్లంతా గంతులు వేస్తూ చెకచెకా పనులు చేసింది. అంతలోనే పెద్దాపురం నుంచి తన మేనమామ ఆయన భార్యా వచ్చేరు. వాళ్లతో కలిసి వచ్చేరు. మేనమామ చిన్నప్పటినుంచీ బాగోగులు చూసినవాడు. ఆవిడ మంచిది. అతిథి సత్కారాలు. విశాల మొహం చిన్నబోయింది. కాఫీ దగ్గరా. భోజనాల దగ్గరా మళ్ళీ స్వగతాలు: నిరాశ. డిసప్పాయింట్‌మెంట్.

ఇదింకో దృశ్యం.

"ఒరేయ్ చంటీ! ఎక్కడికిరా బయల్దేరేవ్!" విశాల వంట ఇంట్లోనుంచి కేకలు పెడుతోంది.

"స్టేడియంలో క్రికెట్ ఆడుతుంటాని కమ్మా! మా ఫ్రెండ్సంతా వచ్చేరు. మాచ్ ఆడతాం. వాళ్ళు గెలిస్తే మేము ఇంటి కొచ్చేస్తాం. మేం గెలిస్తే వాళ్ళు కొడతారు" కళ్ళు తిప్పుతూ చెప్తున్నాడు చంటి,






